

మల్లేపల్లి డివిజన్ గోకుల్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో చీరలను అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల బీఆర్ ఎస్ ఇన్‌చార్జిలు .ఆనంద్‌కుమార్ గౌడ్, జీవన్‌సింగ్, నాయకులు సంజయ్, మాజీద్



ఆసిఫ్‌నగర్ డివిజన్ దత్తాత్రేయనగర్‌లో బతుకమ్మ చీరలను అందజేస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్



నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ కుంట కమ్యూనిటీ హాల్‌లో చీరలను మహిళలకు అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

# ఆడబిడ్డలకు బతుకమ్మ సారెలు

మెహిదీపట్నం, అక్టోబర్ 7 : నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల్లో శనివారం తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న బతుకమ్మ సారెలను ప్రభుత్వ ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మెరాజ్, కౌసర్ మొహినుద్దీన్, బీఆర్ఎస్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, ఠాకూర్ జీవన్‌సింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లేపల్లి డివిజన్ గోకుల్ నగర్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. బతుకమ్మ చీరల పంపిణీతో మహిళల్లో సంతోషం కనిపిస్తుందని అన్నారు.

కార్వాన్, అక్టోబర్ 7 : పేదలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా దసరా పండుగ సమయంలో బతుకమ్మ చీరల పేరుతో ఆడ పడుచులకు చీరలు అందజేయడం గొప్ప విషయమని కార్వాన్ కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్ అన్నారు. శనివారం కార్వాన్‌లోని పన్నీపురా కమ్యూనిటీ హాల్లో కార్పొరేటర్ బతుకమ్మ చీరలు అందజేశారు. స్వామి యాదవ్ మాట్లాడుతూ.. అర్హులైన మహిళలందరికీ బతుకమ్మ చీరలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న కార్వాన్ కార్పొరేటర్ స్వామియాదవ్, జీహెచ్ఎంసీ అధికారులు



లంగర్‌హౌస్ అంబేద్కర్ ప్రభుత్వ పాఠశాలలో చీరలను అందజేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు నంతోట పల్లవి, ఎంఐఎం నాయకులు ఎం.రేణుక, సునంద



గోల్కొండ డివిజన్ అక్బర్‌పురాలో మహిళలకు బతుకమ్మ చీరలను అందచేస్తున్న డీపీవో లలితకుమారి

## మైనార్టీల సంక్షేమానికి కృషి



ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ అన్నారు. ఆసిఫ్‌నగర్ డివిజన్ మురాద్‌నగర్‌లో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భరోసా స్కీం కింద 300 మందికి కుట్టుమిషన్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు ఆరిఫ్ రిజ్వాన్, జాఫర్‌ఖాన్, ఎండీ.మూసా, డాక్టర్ షేక్‌ఖాసీం, సర్ఫరాజ్ సిద్ధిఖీ పాల్గొన్నారు.**- మెహిదీపట్నం, అక్టోబర్ 7**

## 11న పాటల పోటీలు

రవీంద్రభారతి, అక్టోబర్ 7 : తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 11 న రవీంద్రాభారతిలో కళావేదిక మ్యాగజిన్ వారి ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నారు. ' ద వాయిస్ ఆఫ్ కళావేదిక ' పై పోటీల్లో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలని కళావేదిక సాంస్కృతిక సంస్థ నిర్వాహకురాలు రాయపరపు భువన అన్నారు. పోటీల్లో పాల్గొనే గాయకులు 8886479118 నంబర్‌లో సంప్రదించాలని భువన కోరారు.

## చూడముచ్చటగా..



చేతులతో చేసిన కళాఖండాలు చూడ ముచ్చటగా సందర్శకుల మనస్సుదోచేస్తున్నాయి. పాతనగరంతోపాటు బంజారాహిల్స్ కలింగ కల్చరల్‌లో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ వస్త్రాలు ఆకర్షిస్తున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పేరుగాంచిన చేతి కళాఖండాలతో ఈ ప్రదర్శనశాల ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 నుండి రాత్రి 8 గంటల వరకుకొనసాగే ప్రదర్శనశాలలో అమ్మకాలు సైతం చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. కళకాటన్, పారిస్ ఎంబ్రాయిడరీ, పట్టా చిత్రా తదితర వర్ణాల వస్త్రాల అమ్మకాలు సాగుతున్నాయని తెలిపారు. **- చార్మినార్, అక్టోబర్ 7**

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సైదాబాద్, అక్టోబర్ 7 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఏకలవ్య బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ కొత్తకాపు అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులు సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రమన్ సింగ్, బస్తీవాసులు పాల్గొన్నారు.



## షాదీ ముబారక్ చెక్కులు అందజేత

సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలు అవుతున్న పథకాలను అర్హులకు అందించడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో షేక్‌పేట్ మండల పరిధిలో 50 షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి అందజేశారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 7**

### బీసీల సంక్షేమానికి పాటుపడే

## వారిని గుండెల్లో పెట్టుకుంటాం



గన్‌పార్కువద్ద విలేకరులతో మాట్లాడుతున్న కుమారస్వామి

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 7 : బీసీల సంక్షేమానికి పాటుపడే పార్టీలను బీసీలు గుండెల్లో పెట్టుకుంటారనే విషయాన్ని పార్టీలు గుర్తు పెట్టుకుని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి కోరారు. శాసన సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో బీసీలకు ప్రాధాన్యత కలిపించాలని కోరుతూ ఆయా పార్టీల నాయకులకు పలు సూచనలు చేస్తున్నట్లు గన్‌పార్కు వద్ద విలేకరుల సమావేశంలో కుమారస్వామి తెలిపారు. జనగణనలో కులగణన చేపట్టేలా రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ దళ్ యువజన అధ్యక్షులు సాయి యాదవ్, రాష్ట్ర కమిటీ సలహాదారు వెంకటరమణ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయండి



అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని మల్లేపల్లి డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్ అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ సర్కిల్ –12 ఈఈ లాల్‌సింగ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఈఈ లాల్‌సింగ్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో పనిచేసి పూర్తి చేస్తామన్నారు. **- మెహిదీపట్నం అక్టోబర్ 7**

## సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలి



విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీఉజ్జమా సిద్ధిఖీ అన్నారు. ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ డీఈ శ్యాం సుందర్‌రెడ్డికి శనివారం మెహిదీపట్నం రేతిబౌలిలోని డీఈ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. లంగర్‌హౌస్ డివిజన్‌లో ఇనుప స్తంభాలను తొలగించి సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ డీఈకి రాసిన లేఖను వజీ ఉజ్జమాసిద్ధికీ అందజేశారు. దీనికి స్పందించిన డీఈ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. **- మెహిదీపట్నం, అక్టోబర్ 7**